keratam.in
కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్
www.digital.keratam.in
మంగళవారం, 11 జూలై 2023


### పంచాయతీ కార్మికుల సమ్మెపై ప్రభుత్వం

# నిర్లక్ష్యం వీడాలి

- చర్చలకు ఆహ్వానించి డిమాండ్లు పరిష్కరించండి
- ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్

4




### అసెంబ్లీ సాక్షిగా వేతనాల పెంపు ప్రకటన

# వట్టిమాటేనా..?

- మధ్యాహ్న భోజన కార్మికులను అప్పులపాలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- బకాయి బిల్లులు, వేతనాలు తక్షణమే విడుదల చేయాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా
- ప్రారంభమైన మధ్యాహ్న భోజన కార్మికుల నిరవధిక సమ్మె




**శామ్, జూలై10(కెరటం ప్రతినిధి)**

మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.3వేల గౌరవ వేతనాలు చెల్లిస్తామని అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ప్రకటన, జారీ చేసిన జీవో నెం.8 వట్టిమాటేనా అని, ప్రకటనలు, జీవోలు ఎందుకు అమలు చేయరని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా ప్రశ్నించారు. బకాయి బిల్లులు, వేతనాలు చెల్లించాలని, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటియుసి అనుబంధ మిడ్డేమీల్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం నుంచి నిరవధిక సమ్మె ప్రారంభమైంది. విధులను బహిష్కరించిన మహిళా వంట కార్మికులు బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన నిరసన శిభిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మధ్యాహ్న భోజన కార్మికులకు రావాల్సిన బకాయి వేతనాలు, బిల్లులు చెల్లించకుండా నెలల తరబడి జాప్యం చేస్తూ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం అప్పులపాలు చేసిందని ఆరోపించారు. ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో వందలాది మంది విద్యార్థులకు వంటా వార్పు చేస్తున్న మహిళాకార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందన్నారు. కోడిగుడ్లు, నూనెలు, ఆకు కూరలు, కూరగాయలకు సంబంధించి లక్షలాది రూపాయల బకాయి బిల్లులు ప్రభుత్వం చెల్లించాల్సి ఉందన్నారు. గౌరవవేతనం రూ.3వేలు చెల్లిస్తామని సిఎం కేసీఆర్ ఇచ్చిన హామీని అతీగతిలేకుండా పోయిందని, ప్రస్తుత ధరలకు అనుగుణంగా నెలకు రూ.6వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మహిళా కార్మికులు అప్పులు చేసి ప్రభుత్వ పథకాన్ని నడిపించాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ప్రస్తుత ధరలకు అనుగుణంగా ఒక్కో విద్యార్థికి ప్రస్తుత ధరలకు అనుగుణంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం చెల్లిస్తున్న రూ.వెయ్యి వేతనం సైతం నెలల తరబడి చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. శ్రమకు తగిన వేతనం చెల్లించాలని పలుమార్లు ఆందోళనలు చేపట్టినప్పటికి ప్రభుత్వం పెడచెవినపెడుతోందని విమర్శించారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించి సమ్మెను నివారించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులతోపాటు మధ్యాహ్న భోజన కార్మికులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్, విజయలక్ష్మి, పుష్పావతి, ప్రభావతి, మంగ, వెంకటలక్ష్మి, గడ్డం రాధ, ఇందిరా, రాంబాయి, మహిళా సమాఖ్య నాయకులు రత్నకుమారి, దనలక్ష్మి, విజయలక్ష్మి తదితరులు శిభిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు.




# రైతుల అకౌంట్ల లాక్ ఎత్తివేయాలి

యూనియన్ బ్యాంకు ముందు ప్రజాపంథా ఆందోళన

2

## 14 కేజీల గంజాయి పట్టివేత

**బూర్గంపహాడ్, జూలై10(కెరటం ప్రతినిధి)**

బూర్గంపాడు మండలం సారపాక గ్రామంలో ఇతర రాష్ట్రాల నుంచి ఎగుమతి చేస్తున్న 14 కేజీల గంజాయిని బూర్గంపాడు పోలీసులు పట్టుకున్నారు. బూర్గంపాడు ఎస్సై పి.సంతోష్ తెలిపిన వివరాలు ప్రకారం... సోమవారం రాత్రి సమయంలో వాహనాల తనిఖీలలో భాగంగా అనుమానాస్పద వ్యక్తులను తనిఖీ చేయగా...వారి వద్ద నిషేధిత గంజాయి తరలిస్తున్నట్టు గుర్తించిన క్రమంలో ద్విచక్ర వాహనంపై ఉన్న వ్యక్తులు పరారయ్యారని ... ఈ క్రమంలో వారి వద్ద నుండి 14 కేజీల నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.



## పీవీకే 5గని మేనేజర్ శ్రీనివాస్‌ని కలసిన రజాక్

**శామ్, జూలై10(కెరటం ప్రతినిధి)**

పీవీకే 5 గని యందు కార్మికులు ఎదురుకుంటున్న సమస్యలు పరిష్కరించాలని టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ రజాక్ గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్‌ని కలసి చర్చించడం జరిగినది. మేనేజర్, అండర్ గ్రౌండ్ ఏజెంట్ రవీందర్ దృష్టికి సమస్యలను తీసుకురావడం జరిగి నది. మ్యాన్ రైడింగ్ త్వరగా పూర్తి చేయాలి, పీవీకే 5 గనిలో ఏర్పడ్డ ప్రమోషన్ ఖాళీ లను భర్తీ చేయాలి. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రం, సేఫ్టీ ఆఫీసర్ షాకీర్, సెక్రెటరీ చిలక రాజయ్య. తదితరులు పాల్గొన్నారు.

# ఫైరవీలకు తావు లేకుండా దళిత బంధు అమలు చేయాలి

- పథకం అమలుకు జాప్యం ఎందుకు ?
- డిహెచ్పీఎస్ జిల్లా అధ్యక్షులు బందెల నర్సయ్య
- డిహెచ్ఎఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతి

2

# రైతుల అకౌంట్ల లాక్ ఎత్తివేయాలి

## యూనియన్ బ్యాంకు ముందు ప్రజాపంథా ఆందోళన

**శామ్, జూలై10(కెరటం ప్రతినిధి)**

పాత బకాయిలు కట్టలేదనే నెపంతో ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా రైతుల అకౌంట్లో పడిన డబ్బులను డ్రా చేయకుండా రైతుల అకౌంట్ల కు బ్యాంకు అధికారులు లాకులు వేయడం సరైంది కాదని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య అన్నారు. ఇల్లందు పట్టణంలో సోమవారం యూనియన్ బ్యాంక్ ముందు సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభమై వ్యవసాయానికి పెట్టుబడి సేకరించటంలో ప్రభుత్వం అందిస్తున్న రైతుబందు, కళ్యాణ లక్ష్మి,రైతుల పంటల డబ్బులు,రైతు బీమా, పంట నష్టపరిహారం, ఆసరా పెన్షన్లు, తదితర డబ్బులను బ్యాంకు అధికారులు చెల్లించకుండా అకౌంట్లకు లాక్ లు వేయడంతో రైతులు తీవ్ర ఆందోళన గురవుతున్నారని అన్నారు. కార్పోరేట్ యాజమాన్యాలు బ్యాంకులకు తప్పుడు నివేదికలు సమర్పించి లక్షల కోట్ల రూపాయలు తీసుకొని ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయిన నేరస్తులను వదిలేసి దేశానికి అన్నం పెట్టే రైతులపై బ్యాంకుల



అధికారులు కఠినమైన నిబంధనలు తీసుకొచ్చి విరుచుకు పడడం ఎంతవరకు సరైందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే బ్యాంక్ అధికారుల మొండి వైఖరి వీడి రైతులకు ఎటువంటి ఇబ్బందులకు గురి చేయకుండా వారి అకౌంట్లో ఉన్న డబ్బులను డ్రా చేసుకునే అవకాశం కల్పించి లాక్‌లను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అనంతరం బ్యాంక్ మేనేజర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, ఏఐపీకే ఎంఎస్ జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న, ప్రజాపందా ఇల్లందు డివిజన్ కార్యదర్శి నాయిని రాజు, ఎంఎల్ ప్రజా పందా ఇల్లెందు మండల కార్యదర్శి పూనెం కుమార్,అజ్మీర బిచ్చ, బుర్ర రాఘవులు, దేవా, కోటేష్ ,జి భాస్కర్ పోలవరం ఉప సర్పంచ్ కోటయ్య, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# రేపటి విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయండి

**శామ్, జూలై10(కెరటం ప్రతినిధి)**

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని విద్యార్థి సంఘాల రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా జూలై 12న రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని పిడియస్‌యూ భద్రాద్రి కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి బానోత్ నరేందర్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి భయ్యా అభిమన్యు, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి ఇర్ప రాజేష్, పిడియస్‌యూ జిల్లా కోశాధికారి గణేష్ పిలుపునిచ్చారు. ఇల్లందు పట్టణం ఎల్లన్న విజ్ఞాన కేంద్రంలో సోమవారం పిడియస్‌యూ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో కేసీఆర్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు లేరనే సాకుతో పాఠశాలలను మూసివేస్తూ ఉన్నత పాఠశాలలో సౌకర్యాలు కల్పించకుండా ఉపాధ్యాయులను కేటాయించకుండా బాత్రూం, మంచినీటి సమస్య,విద్యుత్ అసౌకర్యాలతో నిత్యం సమస్యలతో పాఠశాలలు ఉంటే వాటిని కనీసం పరిష్కరించాలనే ఆలోచనలో తెలంగాణ రాష్ట్ర




ప్రభుత్వం లేదని అన్నారు. ఇంటర్,డిగ్రీ విద్యా సంస్థలలో అధ్యాపకులు లేక విద్యార్థులు అడ్మిషన్లు తీసుకోవడం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విచ్చలవిడిగా ప్రైవేటు పాఠశాలలకు అను మతులు ఇస్తూ ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం లేదని తక్షణమే ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకురా వాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్స్ 5100 కోట్ల పాత బకాయిలను విడుదల చేయకుండా విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని వాపోయారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించ కుండా నిర్లక్ష్య వైఖరితో రాష్ట్ర ప్రభుత్వం ఉంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో పిడియస్‌యూ కొత్త గూడెం డివిజన్ అధ్యక్షులు యనగంటి వంశవర్ధన్, జిల్లా నాయకులు గంగాధర గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత

**శామ్, జూలై10(కెరటం ప్రతినిధి)**

అక్రమంగా తరలిస్తున్న 46.4 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు లక్ష్మీదేవిపల్లి ఎస్ఐ జె ప్రవీణ్ తెలిపారు.సోమవారం రోజు ఉదయం ఇల్లందు క్రాస్ రోడ్ లోని వనవిహార్ ముందు వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో ముగ్గురు వ్యక్తులు బైక్‌పై అనుమానస్పదంగా కనిపించడంతో మోటర్ సైకిల్ వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా 46.4 కేజీల గంజాయి దొరికినట్టు ఎస్సై ప్రవీణ్ తెలిపారు. దీని విలువ 9,28,000 ఉంటుందని సమాచారం. వీరిని అరెస్టు చేసి విచారణ చేయగా జల్సాలకు అలవాటు పడి చెన్నైకు చెందిన ఇద్దరూ రాజశేఖరన్ విగ్నేశ్వరన్, మాయావన్ వెంకటేష్, హైదరాబాదుకు చెందిన



ముగ్గురు వ్యక్తులు రోషన్ కుమార్ సింగ్, నర్రా మహేష్, పోసోని అభిషేక్‌లు మొత్తం ఐదుగురు కలిసి వరంగల్‌లోని ఓయో రూమ్ ముందు ఉంచిన రెండు టు వీలర్ బైకులను పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజ్ వద్ద ఒక టూ వీలర్ బైక్‌ను దొంగలించి ఒరిస్సాలోని కెలిమెల ప్రాంతానికి వెళ్లి వీరు దొంగలించిన రెండు బైకులను అక్కడ తాకట్టు పెట్టి ఒరిస్సాలో గంజాయి కొనుగోలు చేశారని అక్కడి నుంచి ముగ్గురు వ్యక్తులు బైక్‌పై గంజాయి తీసుకొని రాగా మిగతా ఇద్దరు ఆటోలో వస్తుండగా ఎస్సై ప్రవీణ్ చౌకచక్యంగా వ్యవహరించి వారిద్దరిని కూడా అరెస్టు చేసి నిందితుల వద్ద నుంచి నాలుగు సెల్ ఫోన్లు బైకు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి ఐదుగురిని కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించినట్టు ఎస్ఐ ప్రవీణ్ తెలిపారు. వీరిపై పలు పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నట్టు తెలిపారు.



## పైరవీలకు తావులేకుండా
# దళితబంధు అమలు చేయాలి

- పథకం అమలుకు జాప్యం ఎందుకు ?
- డిహెచ్పీఎస్ జిల్లా అధ్యక్షులు బందెల నర్సయ్య
- డిహెచ్ఎఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతి

**శామ్, జూలై10(కెరటం ప్రతినిధి)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళితబంధు పథకంలో పైరవీలకు తావులేకుండా పకడ్బందీగా అమలు చేయాలని, పైరవీలతో బడాబాబులకు దళితబంధు మంజూరు చేస్తే చూస్తూ ఊరుకోబోమని సిపిఐ అనుబంద దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బందెల నర్సయ్య, సలిగంటి శ్రీనివాస్ అన్నారు. డిహెచ్పిఎస్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపిన అనంతరం కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితబంధు పథకం అమలులో తీవ్ర జాప్యం జరుగు తోందని, పథకం కోసం లక్షలాది నిరుపేద దళిత కుటుంబాలు ఎదురుచూ స్తున్నారన్నారు. తొలిదఫా, రెండో దఫా పథకం మంజూరు చేసి చేతులెత్తేసే పరిస్థితులు కనిపిస్తున్నాయని, ఈ పథకాన్ని రద్దు చేస్తూ దళితులు బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన రీతిలో గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. పథకం మంజూరు కోసం డబ్బులు వసూలు చేసిన వారి వివరాలు సేకరించి వారిని కఠినంగా శిక్షించాలని, ఈ పథకం అమలలో రాజకీయ జోక్యాన్ని నివారించాలని కోరారు. జీవో నెం.25ను సవరించి గృహలక్ష్మి పథకంలో ప్రతి దళిత కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించాలని, ప్రభుత్వ, ప్రైవేటు భూమీ సేకరించి పేదల స్వంతిటి కల నెరవేర్చాలని కోరారు. భూ పంపిణీకి అసైన్డ్ ల్యాండ్ కమిటీని పునరుద్ధరిం చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కె.రత్నకుమారి, మామిడాల ధనలక్ష్మి, కొచ్చెర్ల జోసఫ్, పోలమూరి ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు
# వెంటనే పరిష్కరించాలి

### బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

**శామ్, జూలై10(కెరటం ప్రతినిధి)**

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం బస్టాండ్ వద్ద గల చైల్డ్రెన్స్ పార్కు ఎదుగుగా 5వ రోజు కొనసాగిస్తున్న దీక్షకు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని,వారికి ఈపీఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని అన్నారు.అదేవిధంగా ప్రతీ ఆదివారం సెలవు ప్రకటించడంతో పాటు పండుగలకు సెలవు ఇవ్వాలని,11వ పీఆర్సీ ప్రకారం ప్రతీ కార్మికులకు 25 వేల రూపాయలు ఇవ్వాలని,మల్టీపర్పస్ పని విధానాన్ని రద్దు చేయాలని, అర్హత కలిగిన కారోబార్లు,బిల్లు కలెక్టర్ లకు పంచాయతీ కార్యదర్శులుగా పదోన్నతి కల్పించాలని.చనిపోయిన కార్మికుల దాహన సంస్కారాల కోసం 30 వేల రూపాయలు ఇవ్వాలని,జీఓ 51ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని,వారు చేస్తున్న నిరవధిక సమ్మెకు పూర్తిగా అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు సాయి, తంబర్ల నరసింహారావు, జెర్పుల కళ్యాణ్, గూగులోత్ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి

## ఐక్య వామపక్ష విద్యార్థి సంఘాలు పిలుపు



**శామ్, జూలై10(కెరటం ప్రతినిధి)**

రేపు రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలని ఐక్య వామపక్ష విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. స్థానిక కొత్తగూడెం పట్టణ కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో పిడిఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఇర్ప రాజేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఐక్య వామపక్ష విద్యార్థి సంఘాలు జూలై 12 బంద్ జయప్రదం చేయాలని కోరారు. వామపక్ష విద్యార్థి సంఘ నేతలు బి.వీరభద్రం, భానోత్ ఉపేందర్, కాంపాటి పృధ్వీ, ఆవుల సాంబ మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న 5100 కోట్ల రూపాయల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని, కేజీ టు పీజీ ఉచిత విద్య అందించాలని కోరారు. సంక్షేమ హాస్టళ్లలో చదువుకునే విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రించాలని, మన ఊరు మన బడి పథకంలో ప్రభుత్వ పాఠశాలలన్నింటినీ చేర్చి అభివృద్ధి చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి సరిపడా నిధులు కేటాయించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, నూతన జాతీయ విద్యా విధానం 2020 రద్దుకై అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగంలో ఖాళీగా ఉన్న 25వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, జిల్లాలో ఖాళీగా ఉన్న ఎంఈఓ రెగ్యులర్ పోస్టులను నియమించాలని, రెగ్యులర్ డీఈవో, పాఠశాలల్లో పారిశుధ్య సిబ్బందిని నియమించాలని కోరారు. ఉన్నత విద్యారంగాన్ని గాలికి వదిలేసారని, ప్రభుత్వ యూనివర్సిటీలకు నిధులు కేటాయించకుండా, వాటిల్లో టీచింగ్,నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రైవేట్ యూనివర్సిటీల చట్టాన్ని రద్దు చేయాలని కోరారు. బీసీ సంక్షేమ హాస్టల్ లో ప్రవేశాలకు ఆన్లైన్ వ్యవస్థను రద్దు చేయాలని, పాఠశాలల్లో పెండింగ్లో ఉన్న పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ తక్షణమే అందించాలని వారు డిమాండ్ చేశారు.ఆయా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి నిరసన సగ తగిలేలా రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగానికి సరిపడా నిధులు కేటాయించాలని, ప్రభుత్వ విద్యా రంగం పట్ల మొద్దు నిద్ర వీడాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల సందర్భంగా విద్యా దినోత్సవం రోజున జెండా ఆవిష్కరణ సందర్భంగా విద్యా రంగం సాధించిన ప్రగతిని గూర్చి చెప్పిన మాటల్లో అబద్ధాలే ఎక్కువ అన్నారు. ఇప్పటివరకు మన ఊరు మనబడి పథకానికి మొదటి దశలో మూడు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తానన్న ప్రభుత్వం, కేవలం 600 కోట్లు మాత్రమే ఖర్చు చేసి 40 శాతం పాఠశాలను మాత్రమే పూర్తి చేసిందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాలు విద్యాసంస్థల బంద్ కు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో వామపక్ష విద్యార్థి సంఘం నేతలు మంజుల, కారం సంధ్య, గణేష్,నవీన్ కొట్టే, నాగకృష్ణ, రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.






## రేపటి బంద్‌ను జయప్రదం చేయండి

### ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సందీప్

**బూర్గంపహాడ్, జూలై10(కెరటం ప్రతినిధి)**

ఈ నెల 12న ఐక్య వామపక్ష విద్యార్థి సంఘాలు తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కేస సందీప్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని టేకులచెరువు గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న 5100 స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని, సంక్షేమ హాస్టళ్లకు మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, మన ఊరు- మనబడి పథకం క్రింద ప్రభుత్వ బడులన్నింటినీ చేర్చి అభివృద్ధి చేయాలని కోరారు. జిల్లాలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నాయని అటువంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకో వాలని కోరారు. జిల్లాలో మైనింగ్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని, కేజీ టు పీజీ ఉచిత విద్య అందిం చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రవంత్, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్యటన

**బూర్గంపాడు, జూలై07(కెరటం ప్రతినిధి)**

బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుగెం పూడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మండల వ్యాప్తంగా విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఇరవెండి గ్రామపంచాయతీలోని కొత్తూరులో నివసిస్తున్న కనితి రాణి నిరుపేద కుటుంబం ఇద్దరు పిల్లలు తలసేమియాతో అనేక విధాలుగా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని, వారికి సహాయంగా కుట్టు మిషను అందజేశారు. అనంతరం యాక్సిడెంట్ అయ్యి ఇంట్లోనే నివాసం ఉంటున్న కారం.శివకృష్ణ పరామర్శించారు. ఈ కార్యక్ర మంలో పినపాక నియోజకవర్గ నాయకులు కనితి కృష్ణ, పిసిసి సభ్యులు చక్రవర్తి, జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్, బి బ్లాక్ అధ్యక్షులు బెల్లంకొండ వాసుదే వరావు, మండల నాయకులు కాటం వెంకట్రాంరెడ్డి, వెంకన్న, గుంటక శేషి రెడ్డి, మండల మహిళా కమిటీ సభ్యులు వెంకట్రావ్అమ్మ, కామేశ్వరి చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## మానుకొండ శ్రీధర్ మృతి పట్ల రాయల శాంతయ్య సంతాపం



**శామ్, జూలై10(కెరటం ప్రతినిధి)**

జిల్లా కాంగ్రెస్ నాయకులు, ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు మానుకొండ రాధా కిషోర్ చిన్న కుమారుడు మానుకొండ శ్రీధర్ సోమవారం ఉదయం గుండెపోటుతో మరణించారు. శ్రీధర్ మరణ వార్త తెలుసుకున్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. శ్రీధర్ మృతి చాలా బాధాకరమని, వారి కుటుంబానికి సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబానికి దేవుడు మనోధైర్యం కల్పించాలని ప్రార్థించారు.

## పంచాయతీ కార్మికుల సమ్మెపై

# ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి

- చర్చలకు ఆహ్వానించి డిమాండ్లు పరిష్కరించండి
- ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్

**శామ్, జూలై10(కెరటం ప్రతినిధి)**

న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం గ్రామ పంచాయతీ కార్మికులు ఐదు రోజులుగా నిర్వహిస్తున్న సమ్మె ఉద్యమంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ అన్నారు. డిమాండ్ల పరిష్కారం కోసం గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం నాటికి ఐదో రోజుకు చేరుకుంది. శిభిరాన్ని సందర్శించి ఏఐటియుసి రాష్ట్ర సమితి పక్షాన సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు రోజులుగా సమ్మె నిర్వహిస్తుంటే ప్రభుత్వం సమ్మె నివారణ చర్యలు చేపట్టకపోవడం దుర్మార్గమైందన్నారు. చర్చలకు ఆహ్వానించి



డిమాండ్లు పరిష్కరించాలని ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందని అన్నారు. కనీస వేతనాలు, చట్టబద్ధ హక్కులు, పనిభద్రత వంటి న్యాయమైన డిమాండ్లు తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో సమ్మెను మరింత ఉధృతంగా కొనసాగిస్తామని హెచ్చరించారు. దీక్షల శిభిరాన్ని కాంగ్రేస్ రాష్ట్ర నాయకులు యడవల్లి కృష్ణ, మల్లికార్జున్, పాల్, లక్ష్మణ్, బిఎస్పి రాష్ట్ర నాయకులు యోర్రా కామేష్, సాయి, ఏజెన్సీ పరిరక్షణ కమిటి నాయకులు లాల్సింగ్ నాయక్, శివ తదితరులు సందర్శించి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో జేఏసి నాయకులు దుంపల అమరనధ్, కిషోర్, యూసుఫ్, సురేష్, సలీమ్, వెంకన్న, రామకృష్ణ, మంజుల, ఐత లక్ష్మి, సరోజ తదితరులు పాల్గొన్నారు.

---

## గ్రామపంచాయతీ కార్మికుల

# వేతనాలు పెంచాలి

- అదేవిధంగా పర్మినెంట్ చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి
- ఇతర చట్టబద్ధ హక్కులు, న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించి ఇతర సౌకర్యాలు కల్పించాలి
- ఏజెన్సీ పరిరక్షణ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు లాల్ సింగ్ నాయక్



**శామ్, జూలై10(కెరటం ప్రతినిధి)**

గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలని, అదేవిధంగా పర్మినెంట్ చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఇతర చట్టబద్ధ హక్కులు, న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించి ఇతర సౌకర్యాలు కల్పించాలని ఏజెన్సీ పరిరక్షణ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు లాల్ సింగ్ నాయక్ డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలని, ఇతర చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు కల్పించాలనీ రాష్ట్రవ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ నందు గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికుల నిరవధిక సమ్మె శిబిరాన్ని ఏజెన్సీ పరిరక్షణ కమిటీ బృందం సందర్శించి సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు లాల్ సింగ్ నాయక్ మాట్లాడుతూ గత ఐదు రోజులుగా, తెలంగాణ రాష్ట్రంలోని 12,769 గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న సుమారు 50 వేల మంది గ్రామపంచాయతీ కార్మికులకు వారి శ్రమకు తగ్గ ఫలితం అందడం లేదని, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద భీమా లాంటి చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు కూడా అమలు కావడం లేదన్నారు. శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వాలని, చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు కల్పించాలని రాష్ట్రంలోని గ్రామ పంచాయతీ కార్మిక సంఘాలు జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి జేఏసీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శుల నుండి పంచాయతీరాజ్ కమిషనర్ దాకా వినతి పత్రాలు, సమ్మె నోటీసు ఇచ్చి, ఆందోళనలు నిర్వహించి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి తెలియజేసినప్పటికీ ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడం చాలా బాధాకరమని ఇంత జరుగుతున్న ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం చాలా దుర్మార్గమైన చర్య అని తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు అన్ని వర్గాల ప్రజలు తమ మద్దతుని తెలియజేసి సహకరించాలని కోరారు. పిఆర్సీ నివేదిక ప్రకారం బేసిక్ వేతనం రూ.19000 రూపాయలు చెల్లించాలని, అప్పటివరకు జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు 15,600 రూపాయలు మిగతా సిబ్బందికి 19,500 రూపాయలు చెల్లించాలని, పీఎఫ్, ఇఎస్ఐ, సౌకర్యాలు కల్పించాలని, జీవో నెంబర్ 51 సవరించి, కారో భారీ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏజెన్సీ పరిరక్షణ కమిటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మాలోత్ అశోక్ బాబు, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ రామచంద్రనాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు మాలోత్ శివ నాయక్, జిల్లా నాయకులు బట్టు అరుణ్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి మురళి నాయక్, గోపి నివాస్, కిరణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



---




## పర్యావరణ ఆడిటింగ్ బృదం పర్యటన

**బూర్గంపాడు, జూలై07(కెరటం ప్రతినిధి)**

బూర్గంపాడు మండలం అంజనాపురం గ్రామంలోని జీకేఫ్ ఆగ్రోఫారెస్ట్రీ ప్రధాన కార్యాలయం తో పాటు, కార్బన్ క్రెడిట్ ప్రాజెక్టులో నమోదైన పాండురంగాపురం గ్రామంలోని రైతుల వ్యవసాయ క్షేత్రాలను పర్యావరణ ఆడిటింగ్ కమిటీ సభ్యులు సోమవారం సందర్శించారు. పర్యావరణాన్ని పరిరక్షిస్తూ రైతులకు అదనపు ఆదాయంగా "కార్బన్ క్రెడిట్ " ప్రోత్సాహకాలను అందించే ఉద్దేశంతో తెలుగు రాష్ట్రాల్లో కార్బన్ క్రెడిట్ ప్రాజెక్ట్ మీద పయనీర్ అసోసియేషన్ వారి నేతృత్వంలో ఏర్పాటు చేయబడిన జీకేఎఫ్ ఆగ్రో ఫారెస్ట్రీ సంస్థ పని చేస్తుంది. ఈ పర్యటనలో ఆడిటింగ్ బృందం సభ్యులు అపర్ణ, ప్రియాంక కార్బన్ ప్రాజెక్ట్ కి సంబంధించినటువంటి సంస్థ పనితీరును పరిశీలించడంతోపాటు, జీకేఎఫ్ సంస్థ రైతులతో పాటు వివిధ రైతు సంఘాలతో చేసుకుంటున్నటువంటి ఒప్పంద పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు సందేహాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంస్థ పనితీరును మరియు రికార్డుల నిర్వహణ పై సంతృప్తి వ్యక్తం చేసి, కమిటీ నిర్దేశించుకున్నటువంటి సమయం లోగా ఎక్కువమంది రైతులకు ఈ ఫలాలు అందేలాగా చూడటంతో పాటు, మిగిలిన నమోదు ప్రక్రియను వేగవంతం చేయవలసిందిగా సూచించడం జరిగింది. ఈ పర్యటనలో ఆడిటింగ్ బృంద సభ్యులు తో పాటు టెక్నికల్ హెడ్ వంశీకృష్ణ, మార్కెటింగ్ డిపార్ట్మెంట్ కృష్ణ, పాండురంగాపురం రైతులు జీవన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మధుసూదనా రెడ్డి, రంగారావు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదలకు అండగా

# సిఎం రిలీఫ్ ఫండ్

- అనారోగ్యంతో ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తం
- పేదలకు బంగారు బాటలు వేస్తున్న సీఎం కేసీఆర్
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు రసూల్
- చంద్రుగొండ మండలంలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**శామ్, జూలై10(కెరటం ప్రతినిధి)**

నిరుపేదలకు అండగా సిఎం రిలీఫ్ ఫండ్ నిలుస్తోందని, అనారోగ్యంతో ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తంలా ఉపయోగపడుతుందని, పేదలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు బంగారు బాటలు వేస్తున్నారని, ఖమ్మం పార్లమెంటు సభ్యులు నామ నాగేశ్వరరావు చొరవతో ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరావు ఆదేశాల మేరకు చంద్రుగొండ మండలంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేయడం జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు రసూల్ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలంలో ఖమ్మం పార్లమెంటు సభ్యులు నామ నాగేశ్వరరావు చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి పదిమందికి మూడు లక్షల 22,000 రూపాయల మంజూరు అయినటువంటి చెక్కులను ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరావు ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు ధార వెంకటేశ్వరరావు లబ్ధిదారులకు పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు రసూల్, గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, టౌన్ పార్టీ అధ్యక్షులు సురా వెంకటేశ్వర్లు, గుర్రంగూడెం వైస్ సర్పంచ్ వెంకటరమణ, జిల్లా నాయకులు మెడ మోహన్ రావు, భూపతి రమేష్, జడ వెంకయ్య, మద్దిరాల చిన్న పిచ్చయ్య, గడ్డం శ్రీను, బడికల శ్రవణ్ కుమార్, జంపుల రాంబాబు, తంబళ్ల మంగయ్య, చింతల నాగేశ్వరావు, సయ్యద్ దావూద్ మియా, బొల్లెపోగు సుధాకర్, సయ్యద్ సంసుద్దిన్, కాకటి జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు

- జి.ఓ నెం.60 ప్రకారం వేతనాలు పెంచాలి
- బి.అర్.యస్ ప్రభుత్వానికి గ్రామపంచాయితీ సిబ్బంది అంటే అంత నిర్లక్ష్యం ఎందుకు ?
- టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ
- గ్రామ పంచాయితీ సిబ్బంది చేస్తున్న దీక్షకు ఎడవల్లి సంఘీభావం
- సిబ్బంది భోజనాలు నిమిత్తం రూ.3వేలు విరాళం



**శామ్, జూలై10(కెరటం ప్రతినిధి)**

కేసీఆర్ ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని, జి.ఓ నెం.60 ప్రకారం వేతనాలు పెంచాలని, బి.అర్.యస్ ప్రభుత్వానికి గ్రామపంచాయితీ సిబ్బంది అంటే అంత నిర్లక్ష్యం ఎందుకని టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ ప్రశ్నించారు. కొత్తగూడెం నియోజకవర్గం బస్టాండ్ సెంటర్ నందు గ్రామ పంచాయతీ సిబ్బంది చేస్తున్న దీక్షకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో పని చేస్తున్న సిబ్బందిని పర్మినెంట్ చేయాలి జిఓ నెం.60 ప్రకారం వేతనాలు పెంచాలని, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామ పంచాయతీలలో 50,000 మంది పంచాయతీ సిబ్బంది చేస్తున్నారని, వీరిలో పారిశుధ్య కార్మికులు, స్విపర్లు, పంపు ఆపరేటర్ల, డ్రైవర్లు, కారుబర్లు, బిల్ కలెక్టర్లు తదితర కేటగిరీలలో నర్సులు వైకుంఠదామం, పర్కులో ఆఫీస్ నిర్వహణలో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. గత 20-30 సం"పనులు చేస్తున్నప్పటికీ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయలేదని, పని భద్రత, వేతనాలు పెంపు అన్ని అమలు చేయాలని టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా మాయమాటలతో కాలయాపన చేస్తుందని, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మీరు చెప్పింది ఒక్కటి అయిన చేశారా? అని, అమాయక ప్రజలతో ఆటలు వద్దు కేసీఆర్, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరిస్తామని, రాబోయే రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ నాయ్యం జరుగుతుందని, కొన్ని రోజులు ఓపిక పట్టండి రావణుడి పాలనను పరాద్రోలుదం రాముడు పాలనలో ముందుకు సాగుదామనీ టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ తెలిపారు. అనంతరం గ్రామ పంచాయతీ సిబ్బంది భోజనాలు నిమిత్తం రూ.3వేలు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, టౌన్ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, ఐఎన్టియూసి నాయకులు జెలిల్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, లక్ష్మీదేవిపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్, చుంచుపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు శనగ లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు వేలెటి వెంకటేశ్వర్లు, సారంగా ఫణి, రమూర్తి తదితరులు పాల్గొన్నారు.





# స్పందించిన మానవత్వం

## రోడ్డు బాధితులకు ఆర్థిక సహాయం

**శామ్, జూలై10(కెరటం ప్రతినిధి)**

లక్ష్మీదేవిపల్లి మండలం హమాలి కాలనీ గ్రామానికి చెందిన చవాన్ సుభాష్, కొలి సమ్మయ్యలు చతీష్ గడ్ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయలపాలయ్యారు. ఇద్దరు ప్రాణాపాయస్థితిలో వీరికి వైద్య ఖర్చుల నిమిత్తం సహాయం చేయాలనే ఉద్దేశంతో ముందుకు వచ్చిన ఆత్మ కమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్ తన మిత్రులైన రామకృష్ణ, యంజె రాజు, ప్రణయ్ కుమార్ లతో కలిసి వారి వారి మిత్రుల ద్వారా కొంత మొత్తాన్ని సమీకరించారు. ఖమ్మం కిమ్స్ హాస్పిటల్, మమత హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాధితుల్ని



పరామర్శించిన ఆత్మ కమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్, కో ఆప్షన్ సభ్యులు జక్కుల సుందర్, తాళ్ళపల్లి రాజు(ఎంజేఆర్), రామకృష్ణ (ఆర్కె), ప్రణయ్ కుమార్ (గున్ను), తుంపిరి ప్రసాద్ లు బాధితులకు 40 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అడిగిన వెంటనే బాధితుల కోసం మంచి మనసుతో ముందుకు వచ్చి సహాయం చేసిన శ్రేయోభిలాషులకు, మిత్రులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా మరొకసారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపి రాబోయే రోజుల్లో బాధితులకు మరికొంత ఆర్థిక సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తురుపాటి కొమరయ్య, తూర్పాటి సారంగపాణి, హస్తం సాంబయ్య, తూర్పాటి సారయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.





## శ్రీనివాస్ యాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రభుత్వ విప్

**శామ్, జూలై10(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గం పరిధిలోని చర్ల మండలం బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నక్కినబోయిన శ్రీనివాస్ యాదవ్ ఇటీవల కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. గుంపెనగూడెం గ్రామంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు వారి నివాసానికి వెళ్లి దశదినకర్మలకు హాజరై మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా కల్పించారు.

